PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 54 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 20 ఫిబ్రవరి 2026

### కేడీసీలో ఘనంగా అంతర్జాతీయ సదస్సు ప్రారంభం


3లో

### సోలార్ ప్యానల్ ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి


3లో

# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

● సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం ● స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన ● తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి ● కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, మిగతా2లో...

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు



**రాయపూర్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా మిగతా2లో...


2లో

## ఎప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

- సర్ ప్రక్రియపై ఆయా రాష్ట్రాలకు ఇసి ఆదేశం



## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం

28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

హైదరాబాద్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు మిగతా2లో...

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం: బండి


2లో

## ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

● ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి ● ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి ● సిఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ



**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మిగతా2లో...



## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక

భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా మిగతా2లో...


2లో

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా...

ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం

అధికారంలోకి రావడం ఖాయం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు

ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ,19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కృత్రిమ మేధకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మిగతా2లో...

## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం

పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే

చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. మిగతా2లో...

## ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్



● పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొత్తు వ్యవహారాలు ● క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం ● వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..అప్పుడు చూపిస్తాం ● మీడియాతో హరీష్ రావు వ్యాఖ్య..జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

**ఆదిలాబాద్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడు తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. మిగతా2లో...

## ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళికలు

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్


2లో

# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేక పోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. అలాగే ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు పాత బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. కేవలం రైతులు, మహిళలకే కాదు, నిరుద్యోగులకిచ్చిన ప్రతి హామీ కూడా రెండేళ్ల నుంచి పెండింగ్ లోనే ఉంది. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని తెలంగాణ యువతీ యువకుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సహాయం అందజేయడానికి 2026-2027 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాను.ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోంది. అలాగే పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారి అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయన్నారు యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వనే లేదు. విద్యార్థినులకు స్కూటీలు రానేలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వేల కోట్లు బాకీ పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉంది అన్నారు.

# మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం: బండి

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల చెంపచెల్లుమనిపించామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ బరితెగించి కాంగ్రెస్‌తో కుమ్మక్కైందని విమర్శించారు. భాజపాను అడ్డుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుమ్మక్కయ్యాయి. మజ్లిస్ కోసమే భాగ్యనగరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మూడు ముక్కలు చేశారు. రూ.2.18 లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడికి పోయాయి. దిల్లీకి మూటలు పంపేందుకే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఒక్కో మంత్రి అవినీతి చిట్టా బయటపెడతాం. అవినీతికి సంబంధించిన ఆడియో రికార్డులు మా వద్ద ఉన్నాయి. 2029లో ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండదని బండి సంజయ్ అన్నారు.

# ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు.

# వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా...

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ఎప్రిల్ నుంచి పలు రాష్ట్రాల్లో ఎన్నికల సవరణ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ పక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు పలు రాష్ట్రాలప్రధాన ఎన్నికల అధికారులకు అత్యవసరంగా లేఖలు రాసింది. ఏప్రిల్ నుంచి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పక్రియ ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదును అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మొత్తం 20కి పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. వాటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ / కాశ్మీర్, లడఖ్, కర్ణాటక, ఒడిశా, జార్ఖండ్, సిక్కిం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూ ఉన్నాయి. సర్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఆయా రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారులు వీలైనంత త్వరగా సన్నాహకాలను పూర్తి చేసి, ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభమయ్యే సజావుగా జరిగేలా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం దిశానిర్దేశం చేసింది.

# మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

(మొదటి పేజీ తరువాయి)

భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

**అమరావతి,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం.వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక - ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.

# 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026 -27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూప కల్ప నపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభు త్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# కేడిసీలో ఘనంగా అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

**హనుమకొండ, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలిరోజు అంతర్జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్జీనియా కామన్‌వెల్త్ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ మెడిసిన్, అమెరికాకు చెందిన ప్రొఫెసర్ కె. శ్రీనివాస్ మూర్తి గారు " మాలిక్యూలార్ బేసిస్ ఆఫ్ మెడిసిన్" అనే అంశంపై కీలక ఉపన్యాసం అందించారు. ఆయన మాట్లాడుతూ శరీరంలోని వృద్ధి, భేదీకరణ, మెటాబాలిజం, అపోప్టోసిస్ వంటి ప్రధాన శారీరక ప్రక్రియలు సెల్ సిగ్నలింగ్ మార్గాల ద్వారా నియంత్రించబడతాయని వివరించారు. ఈ మార్గాల్లో ఏర్పడే లోపాలు క్యాన్సర్, మధుమేహం, మెటాబాలిక్ మరియు ఇన్ఫ్లమేటరీ వ్యాధులకు కారణమవుతాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సెల్ సర్ఫేస్ రిసెప్టర్లు, కైనేసులు, ఫాస్ఫటేసులు మరియు అంతఃకణ సంకేత అణువులు ఔషధ లక్ష్యాలుగా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆధునిక ఔషధ అభివృద్ధి ఈ సంకేత అణువులను లక్ష్యంగా చేసుకుని ఎంపికాత్మకంగా పనిచేసే మందుల రూపకల్పనపై







దృష్టి సారిస్తోందని చెప్పారు. కణ సంకేత మార్గాలపై లోతైన అవగాహన సమర్థవంతమైన మరియు ప్రభావవంతమైన చికిత్సా ఔషధాల అభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన తన ప్రసంగంలో వివరించారు. ఐఐటీ చెన్నైకి చెందిన మరో వక్త ప్రొఫెసర్ =. సురేష్ గారు క్యాన్సర్ వ్యాధి కారకాలను, వ్యాధి లక్షణాలను, నివారణ చర్యల గురించి వివరించారు. ఆయుర్వేద వైద్యులు ప్రొఫెసర్ ా. శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో జీవ రసాయన పరిశోధనలో మరియు వ్యాధుల నివారణలో ఆయుర్వేద వైద్యం అనేది చాలా ప్రాముఖ్యత కలిగింది అని తెలిపారు. ప్రొఫెసర్ ఇస్త్రారి వైరస్ మరియు వాటి వ్యాప్తి విధానం, ముందు జాగ్రత్తలు, చికిత్స విధానాలు గురించి ఉపన్యసించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ గారి అధ్యక్షతన, సదస్సు కన్వీనర్ డాక్టర్ పి రోహిణి గారి అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ రజిని లతా, డాక్టర్ రాజశేఖర్, ×ూూజ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనాథ్ గారు , జంతుశాస్త్ర విభాగానికి చెందిన కోఆర్డినేటర్స్ డాక్టర్ టి డి దినేష్, డా పి గౌరీ, డాక్టర్ వి రాజయ్య, డాక్టర్ స్వామి , ఇతర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం



**నడికూడ, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండలం ముస్తాలపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్"పథకంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పందన ఎన్జీవో స్పందన పాల్గొని రైతులను ఉద్దేశించి రైతులు తప్పకుండా తమకున్న భూమిలో మొదటగా కొంతవరకైనా ఎలాంటి ఎరువులు పురుగుమందులు వాడకుండా కేవలము సహజ సిద్ధ పద్ధతిలో మాత్రమే పంటలు వేసి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించడం జరిగింది. రసాయనాల వినియోగం లేకుండా పంటలు పండించడం, స్థానిక గోమయం, గోమూత్రం వినియోగం, జీవామృతం, ఘనజీవామృతము, బీజా మృతం వాడకము, మల్చింగ్ –నేలతడిని కాపాడటం,




మిశ్రమ పంటలు మరియు అంతర పంటలు వేసుకోవడం వంటివి ఈ సహజ సిద్ధ వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశము. గతంలో పశువుల ఎరువు, చెరువు మట్టి, గొర్రెల మందలను పొలంలో తిప్పడం ద్వారా రైతులు తమ పొలాలకు ఎరువులను అందించేవారని తెలపడం జరిగింది ఈ కాలంలో వివిధ రకాల పంటలపై విచ్చలవిడిగా ఎరువులు, రసాయనాలను వాడడం వల్ల దాని ప్రభావం మానవాళి ఆరోగ్యం పై పడటంతో పాటు నేల సారవంతము కూడా క్రమేణ క్షీణిస్తుంది. అదేవిధంగా ఈ గ్రామంలో సహజ సిద్ధ పద్ధతిలో జీవామృతం, బీజామృతము తయారు చేసే బి. ఆర్. సి సెంటర్ ను రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. మరియు సహజసిద్ధ పద్ధతిలో సాగు చేసేటటువంటి వరి పొలాలను కూడా రైతులతో పాటు కలిసి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక. జైసింగ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు జనగం ప్రదీప్, మాదారపు రామకృష్ణ , స్పందన ఎన్జీవో రిప్రజెంటేటివ్ దేవేందర్ రెడ్డి రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

# సోలార్ ప్యానల్ ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**ఆత్మకూర్, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మోడల్ సోలార్ విలేజ్ ప్రోగ్రాం కింద ఎంపికైన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం ఆత్మకూరులో లబ్ధిదారు ఇంటి పైన ఏర్పాటుచేసిన సోలార్ ప్యానల్ ల ద్వారా సౌర విద్యుత్ ఉత్పాదక యూనిట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిలతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. సౌర విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్యానల్ వద్ద ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడల్ సోలార్ విలేజ్ కింద ఎంపికైన ఆత్మకూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్యానల్ గురించిన వివరాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామంలో 1171 గృహ జ్యోతి సర్వీసులకు ప్రతి గృహం పైన రెండు కిలోవాట్ల



సామర్థ్యం కలిగిన సోలార్ యూనిట్ ను అమర్చనున్నట్లు అధికారులు తెలియజేశారు. సౌర విద్యుత్ ను గృహ అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్తును నెట్ మీటర్ ద్వారా గ్రిడ్ కు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. దీంతో గృహ వినియోగదారులు అదనపు ఆదాయం పొందుతారని వివరించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న 468 వ్యవసాయ పంప్ సెట్లకు 7.5 కిలోవాట్ల సోలార్ యూనిట్లు అమర్చనున్నట్లు పేర్కొన్నారు. సోలార్ యూనిట్లకు అయ్యే వ్యయం ( సుమారుగా 48.35 కోట్ల ఎమ్మెన్నార్ఈ రాయితీ మినహా) తెలంగాణ ప్రభుత్వం భరించి గృహాలకు, వ్యవసాయ పంపుసెట్లకు ఉచితంగా తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా అందిస్తుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరి, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, డీఈ మల్లికార్జున్, టీజీ రెడ్కో డీఎం మహేందర్ రెడ్డి , తహసిల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

# కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా 'లయన్స్ కేఫ్'

- కాంగ్రెస్ రాష్ట్ర యువనాయకులు తుమ్మల యుగేందర్
- లయన్స్ కేఫ్‌ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా 'లయన్స్ కేఫ్'లో టీ, కాఫీ, లెమన్ టీ తో పాటు పలు రకాల బిస్కెట్లు, డ్రింక్స్ అందుబాటులో ఉండడం అభినందనీయమని, ఉద్యోగాల మీదనే ఆధారపడకుండా పట్టుదలతో యువత చిన్న చిన్న వ్యాపారాల ద్వారా కూడా అభివృద్ధి చెందవచ్చని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు డాక్టర్ తుమ్మల యుగేందర్ అన్నారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల రోడ్డు లో గురువారం నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్.కె జావిద్, ఎస్.కె బాబి వారిచే నూతనంగా ఏర్పాటుచేసిన 'లయన్స్ కేఫ్' ను యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ లైన్స్ కేఫ్ నిర్వాహకులు తుమ్మల యుగంధర్ ను పూలబొకే, శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా నిర్వాహకులను యుగంధర్ అభినందించారు. లయన్స్ కేఫ్ నిర్వాహకులు మాట్లాడుతూ.. మాచే నూతనంగా ఏర్పాటుచేసిన ఈ కేఫ్ లో కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా టీ, కాఫీ, లెమన్ టీ అన్ని రకాల టీలు, బిస్కెట్స్, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ లభించునని చక్కటి ఆవరణలో కస్టమర్లకు ఆహ్లాదకరంగా ఉంటుందని కస్టమర్లు ఆస్వాదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్తంభాద్రి స్విమ్మర్స్ అసోసియేషన్‌తో నాకు సంబంధం లేదు

## - ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు వెంకటేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్తంభాద్రి స్విమ్మర్స్ అసోసియేషన్ తో నాకు సంబంధం లేదని ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిరిపురపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... మున్నేరు లో రెగ్యులర్ గా ఈత కొట్టే మిత్రులం అందరం కలిసి సమిష్టిగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ను ఏర్పాటుచేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. నా అనుమతి లేకుండా స్తంభాద్రి స్విమ్మర్స్ అసోసియేషన్ పేరిట ఏర్పాటుచేసిన దానిలో ఉపాధ్యక్షుడుగా నా పేరు వ్రాయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఇటువంటి చర్యలు శ్రేయస్కరం కాదని, భవిష్యత్తులో కూడా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని, నా అనుమతి లేకుండా నా పేరు వ్రాసిన వారికి పత్రికా ముఖంగా తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్సకు ఆర్థిక సహాయం

- యువ నేతాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో...



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మండలం, చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన కబ్బాక రామన్న వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లి వస్తుండగా ప్రమాదవాషత్తు బండి మీద నుండి కింద పడి తలకు బలమైన గాయం తాకడం వల్ల మొదట స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం హనుమకొండలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకు వెళ్లడం జరిగింది. బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టిందని బ్రెయిన్ కు ఆపరేషన్ అవసరం ఉందని దీనికి చాలా డబ్బు ఖర్చు అవుతుందనీ అక్కడ వైద్యులు తెలిపారు. కబ్బాక రామన్నది చాలా బీద కుటుంబం. వారికి ముగ్గురు కూతుర్లు. వారు చిన్న పిల్లలు. ఒకటి, రెండు, మూడు తరగతులు చదువుతున్నారు. దయచేసి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయగలరని వారి కుటుంబ సభ్యులు వేడుకోగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు, యువ నేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు, బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్ గజ్జెల సుమన్, మిత్రుడు ఆగబోయిన శ్రీకాంత్ మరియు దాతల సహకారంతో డబ్బులు సేకరించి ఈరోజు హాస్పిటల్ కి వెళ్లి రామన్నను పరామర్శించి 16,500 రూపాయలు అతని భార్యకు అందజేయడం జరిగింది. మరి కొంతమంది దాతలు డైరెక్ట్ గా వారి అకౌంట్ కి డబ్బులు పంపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో చిదురాల హేమ సుందర్, రవీందర్ కొర్నిబెల్లి, దొడ్డి నవీన్, గుడిసేవ నాగసాయి, కందగట్ల రాజేందర్, బింగి సునీత, సదానందం కనుకుల, నరేష్ రంగోజు, రాందేవ్, స్వరూప, సతీష్ మునుకుంట్ల, దబ్బగట్ల వేణుగోపాల్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు , బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మధ్యాహ్న భోజనం కార్మికురాలి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



**ములుగు జిల్లా ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండల కేంద్రంలో గల చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న అనిరెడ్డి మణెమ్మ ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో శ్రమకోర్చి పనిచేస్తున్నారు మధ్యాహ్న భోజన కార్మికుల తరఫున ఏఐటీయూసీ యూనియన్ ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలిచింది గత ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండానే కాలయాపన జరపడం జరిగింది కావున ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం అయినా మధ్యాహ్న భోజన కార్మికులను మరియు అనిరెడ్డి మణెమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని చెప్పి ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల ములుగు జిల్లా అధ్యక్షురాలు సామ రమా లక్ష్మి మరియు సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి వడి సారయ్య మరియు తదితరులు తదితర సంఘాలకు చెందిన నాయకులు కార్మికులు తదితరులు జరిగింది

# జీతాలు లేక అరిగోసపడుతున్న అటవీశాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

- కరుణించండి డి.టీ.ఓ సార్ గారు..



**ములుగు జిల్లా ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా అటవీ శాఖ లో గత 15 సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుచున్న (110 మంది) అవుట్సోర్సింగ్ సిబ్బంది, గత 11 నెలల నుండి జీతాలు విడుదల కానందున, మా యొక్క ఆర్థిక పరిస్థితి మరియు కుటుంబ పోషణ భారంగా ఉన్నది. ప్రతినెలా జీతాలు వస్తూంటేనే కుటుంబ పోషణ గడవడం భారంగా ఉంటది, అలాంటిది గత 11 నెలల నుండి రాకపోవడం వలన మేము చాలా దుర్భరమైన పరిస్థితి ఎదుర్కొంటున్నాము తీవ్రమైన మానసిక వొత్తిడిలో ఉన్నాము. గవర్నమెంట్ నుంచి Afforestation నిదుల క్రింద ప్రతి నెల అవుట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా మాకు జీతాలు ఇవ్వడం జరుగుతుంది, ఆదేవిదంగా ఈ సంవత్సరం కూడా డిసెంబర్–2025 న ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అండ్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణా నుండి అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలా కోసం నిధులు విడుదల చేయడం జరిగినది. కానీ ఙూ ములుగు గారు ప్రత్యేకంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ నుంచి కొనసాగింపు లెటర్ కావాలి అని అవసరం లేని కొర్రీస్ పెట్టి ఙఙూం ఆఫ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సబ్మిట్ చేసిన బిల్స్ ని రిజెక్ట్ చేయడం జరిగినంది. కానీ వేరే జిల్లాలో ఙఙూం నుండి under-taking తీసుకుని జీతలా బిల్స్ పాస్ చేయడం జరిగినది అని ఙూ ములుగు గారికి వివరించి మా జీతాలు విడుదలకోసం ప్రాధేయపడినా కనుకరించలేదు. కావున ఫారెస్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి జీతలాలు విడుదల చేసి మమ్మల్ని ఆదుకోవాల్సిందిగా పత్రిక ముఖంగా తమరిని డి. టీ. ఓ సార్ గారిని వేడుకుంటున్నాం. ఫారెస్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది అహ్మద్, ప్రశాంత్, శివ, రవీందర్ వైద్యనాథ్ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది తెలియజేస్తున్నారు

## ఘనంగా చత్రపతి శివాజీ 396వ జయంతి ఉత్సవం



**చిట్యాల ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి భారతీయ జనతా పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, పూలమాలవేసిన అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ స్వరాజ్య స్థాపన కోసం పోరాటాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప మహనీయుడని మొగలుల తలలు వంచి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని ఆయన అప్పుడు చేసినటువంటి పరిపాలన అన్ని వర్గాల వారికి సమన్వయంగా ఉంటూ మన యొక్క దేశ సంస్కృతిని కాపాడడంలో ముందుండేవారని కావున ప్రతి ఒక్క భారతీయుడు చత్రపతి శివాజీ గారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు మైదం శ్రీకాంత్.మందల మొగిలి. నల్ల శ్రీనివాస్ రెడ్డి. వల్లాల ప్రవీణ్.కెంసారపు ప్రభాకర్ రాజకుమార్. గొర్రె అనిల్.వెంకటేశ్వర్లు. కదం రాజు. అశోక్ చారి. రాయిని శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు గంగాధర విద్యార్థులు ఎంపిక





**గంగాధర ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి మంచికట్ల నంద కిషోర్, 9 వ తరగతి విద్యార్థి మాలె కళ్యాణ్ రాష్ట్రస్థాయి 2వ ఎడిషన్ సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియం లో ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్ వాలీబాల్ ఛాంపియన్ షిప్‌లో నందకిషోర్, నల్గొండలో ఈనెల 20 నుండి 22 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో-ఖో ఛాంపియన్ షిప్ లో కళ్యాణ్ పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న, ఉపసర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో ధమ్మని రాము, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రఘురాం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు.

## న్యూ లయోలా హైస్కూల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి



**హన్మకొండ, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ, కుమార్ పల్లి లోని న్యూ లయోలా హై స్కూల్లో వీర శివాజీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ , ప్రిన్సిపల్ కర్రే చంద్రశేఖర్ ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం తాడిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ విరోచిత పోరాటం ఈ దేశం పట్ల, మహిళలపై గౌరవం, ఆత్మగౌరవ పోరాటం సమానత్వం అన్ని వివరించడం జరిగింది. వీర శివాజీ చరిత్ర తెలుసుకొని వారిలా దేశం పట్ల ప్రేమను పెంచుకోవాలని దేశ అభివృద్ధి కోసం విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదిగి తిరిగి సమాజానికి ఏదో ఒక మంచిని చేసే ప్రయత్నం చేయాలని భవిష్యత్తు తరాల అభ్యున్నతి కోసం భావితర నిర్మాతలు కావాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్‌కు 33వ డివిజన్‌లో విజయం కార్పొరేటర్ హీనా పర్వీన్ కుటుంబానికి ఘన సన్మానం




**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** గత 30 సంవత్సరాల తర్వాత 33వ డివిజన్ హుస్సేనీపుర నుండి కాంగ్రెస్ పార్టీ తరపున కార్పొరేటర్‌గా హీనా పర్వీన్ (ఇక్రామ్ సికిందర్) భారీ మెజారిటీతో గెలుపొందడం ముస్లిం సమాజానికి ఎంతో అవసరమైన విజయంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హీనా పర్వీన్ భర్త ఇక్రామ్ సికిందర్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పూలదండలు వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ, కొన్ని చిన్న పార్టీలు కారణంగా గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఈ డివిజన్‌లో గెలవలేకపోయిందన్నారు. అయితే, ఈసారి ముస్లిం సమాజం ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడంతో హీనా పర్వీన్ భారీ మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. ఈ విజయం భవిష్యత్తులో పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, లయీాఖ్ ఖాద్రీ, అబ్దుల్ రహ్మాన్, మొహమ్మద్ కలిమొద్దీన్, సయ్యద్ కరీం, ఆమెర్ బషీర్, అబ్దుల్ బారి, అజీం, ఖలీల్ పాషా, ముజాహిద్, ఆరిఫ్ ఖాన్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం: రాకేష్ గైక్వాడ్





**హైదరాబాద్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తుల్జా భవాని మండలి కాటేదాన్ సంఘం దయానంద్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరి బౌలి డివిజన్ తెలంగాణ జాగృతి యువ నాయకుడు రాకేష్ గైక్వాడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిక్షకుడు హిందూ సామ్రాట్ గెరిల్లా యోధుడు సర్వ మానవాళికి దిక్సూచి, దేశభక్తి ధైర్యసాహసాలు ప్రజాహిత పరిపాలనతో భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన చత్రపతి శివాజీ మహారాజ్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారు చూపిన బాట తరతరాలకు స్ఫూర్తిదాయకమని రాకేష్ గైక్వాడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, రాజ్ కుమార్, ఓంకార్, నితిన్, బబ్లు, శ్రీకాంత్ గౌడ్, మహేందర్, శ్రీధర్ రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరలో గోల్డెన్ ప్యారేట్ మిరప పంటపై రైతులకు అవగాహన సదస్సు



**మంగపేట, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మంగపేట మండలం మల్లూర గ్రామంలో ఎలైట్ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో గోల్డెన్ ప్యారేట్ మిరప పంటపై రైతులకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు చిడం ముకుందం గారి మిరప క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మండలంలోని ఎనిమిది గ్రామాల నుంచి సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు గోల్డెన్ ప్యారేట్ మిరప పంటను ప్రత్యక్షంగా పరిశీలించి, పంట అభివృద్ధి, దిగుబడిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రకం మిరప పంటలో తెగుళ్ళు తక్కువగా ఉండటం, రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకోవడం, అధిక దిగుబడిని అందించడం వంటి ప్రత్యేకతలు ఉన్నాయని రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలైట్ సీడ్స్ కంపెనీ రీజినల్ మేనేజర్ చల్లా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే రైతులు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు. సేల్స్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి పంట నిర్వహణ, సంరక్షణ చర్యలపై రైతులకు విపులంగా వివరించారు.అలాగే శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ డిస్ట్రిబ్యూటర్ బత్తుల ప్రణీత్ గారు పాల్గొని రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు. ఈ అవగాహన సదస్సు రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న రైతులు తెలిపారు.

## ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం ఖైదీలకు ఇఫ్తార్ సామాగ్రి పంపిణీ





**కరీంనగర్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తూ.. ఉపవాస దీక్షలు (రోజా) చేపడుతున్న ముస్లిం ఖైదీలకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలోగురువారం ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు, ఖైదీల ఇఫ్తార్ కోసం పండ్లు, డ్రైఫ్రూట్స్, నమాజ్ కోసం జానిమాజులు, టోపీలు, తస్బీహ్, సూరే యాసిన్, సూరే రహమాన్, ఖురాన్ మజీద్, సుర్మా, అత్తర్ లను పంపిణీ చేశారు. జిల్లా జైలు పర్యవేక్షడికి, జైలర్ కు ఈ సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు గత 28 సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఖైదీలకుఇఫ్తార్ సామాగ్రి, నమాజ్ ఆచరించడం కోసం సామాగ్రి, ఖురాన్ లను అందిస్తున్నామన్నారు. ఇదే కాకుండా రంజాన్ పర్వదినం ఈదుల్ ఫితర్ సందర్భంగా కుల మతాలకు అతీతంగా యావత్తు ఖైదీలకు, జైలు సిబ్బంది మొత్తం 500 మందికి చికెన్ బిర్యానీ, షీర్ ఖుర్మా సెమియాలను పంపిణీ చేస్తున్నామన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం పార్టీ అభివృద్ధి కోసం, నాయకుల కోసం పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఖైదీలకు, ముస్లిం సమాజానికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ముస్లిం సమాజానికి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంజాన్ మాసంలో చెడును పారద్రోలి.. మంచిని ప్రసాదించాలని, ఎంఐఎం దేశ వ్యాప్తంగా విస్తరించి విజయం సాధించాలని, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వాన్ని ప్రజలు బల పర్చాలని అల్లాహ్ ను వేడుకున్నారు. ఎక్కువ సమయం ఫోన్లలో కాకుండా ప్రార్థనల్లో గడపాలని ముస్లిం యువతకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, కార్పొరేటర్లు మాజిద్ హుస్సేన్, మొహసీన్ మొహియుద్దీన్, నాయకులు అజర్ దబీర్, ఫసియుద్దీన్ ఖాలీద్, బాబుజానీ, అరిఫ్ అహ్మద్, అంజద్ ఖాన్, వాజిద్ అలీఖాన్, అక్బర్, షబ్బీర్, సాజిద్, అసిమ్, గాలి రాజు, లింగంపల్లి శ్రీనివాస్, అన్నిమల్ల సురేష్, బెజ్జంకి సుధాకర్, మేరాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం: బండారి శ్రీవాణి వెంకటరావు అభినందనలు





**ఉప్పల్ ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు రామంతపూర్ డివిజన్ పూర్వ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకటరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా బండారి శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ,సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పుంగనూరులో అగ్నిప్రమాదం.. మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది..



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 19 (ఆంధ్రప్రదేశ్: పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరులో గురువారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించిందని పుంగనూరు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు ఒక ప్రకటన తెలిపారు. పుంగనూరు అర్బన్ పరిధిలోని యు.ఎన్.ఆర్ జంక్షన్ వద్ద ఎం.రాజారెడ్డికి చెందిన మామిడి తోటలో అగ్ని ప్రమాదం సంభవించిందని రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడం జరిగిందని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. సకాలంలో స్పందించడంతో మంటలను అదుపు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 50 వేల రూపాయల వరకు నష్టం వాటిలిందని ఆయన తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు ధూమపానం సేవించి సిగరెట్ ముక్కలను ఆర్పకుండా వేయడంతో ప్రమాదం సంభవించి ఉండొచ్చని ఆయన అన్నారు. ఎండాకాలం కారణంగా ఎండలు అధికమవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పల్లె ప్రాంతాలలో నివసిస్తున్న వారు గడ్డివాము, పంట పొలాల వద్ద జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు.

# నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నేతలతో కలిసి నగర కాంగ్రెస్ అధ్యక్షులు నూతన కార్పొరేటర్ వైద్యులు అంజన్ కుమార్..

## నేడు నగరంలోని ఆర్ అండ్ బి అత్యధిక గృహంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం...



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని ఆర్&బి అతిథి గృహంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులతో కలిసి కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నూతన కార్పొరేటర్ డాక్టర్ అంజన్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజన్ కుమార్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థలో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తూ నగర అభివృద్ధి కోసం మీడియాతో కలిసి పనిచేస్తామని తెలిపారు. "ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న మీడియా మరియు మేము కలిసే పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అబద్ధపు వాగ్దానాలతో కార్పొరేషన్‌ను గెలిచిందని ఆరోపించిన ఆయన, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు అందరూ సమిష్టిగా పోరాడి నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. గతంలో జరిగిన అవినీతి మళ్లీ పునరావృతం కాకుండా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో నగరానికి అభివృద్ధి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిజాయితీగా అమలు చేస్తామని, అవినీతికి తావు లేకుండా పారదర్శక పరిపాలన అందించడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

**సునీల్ రావు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు**

కాంగ్రెస్ నేత ఆకుల నర్మదా నరసయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండడంతో మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావుపై మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వెలిచాల జగపతిరావు తీసుకొచ్చిన పథకాల వల్లే నగరంలో మంచినీటి సరఫరా వంటి అభివృద్ధి కొనసాగుతోందని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్‌గా ఉన్న వ్యక్తి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం తగదని, వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ మేయర్ ముసుగులో నగరాన్ని అవినీతి మయం చేసే పరిస్థితి ఉందని ఆరోపిస్తూ, కరీంనగర్ ప్రజలను కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా అవినీతి రహిత పాలన అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, వరాల నరసింగం, గుమ్మడి రాజకుమార్, గంట శ్రీనివాస్, పడాల అజయ్, కాంతార జగన్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, చాడగోండ కవిత బుచ్చిరెడ్డి, ఆకుల నందిని ఉదయ్, కళ్లేపెల్లి శారద బాలరాజు, మహమ్మద్ ఆఫ్రీన్ ఇక్రం పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు హాజరయ్యారు.

# రైసింగ్ సన్ స్కూల్‌పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

● కావాలని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు: కరస్పాండెంట్ ఆకుల రమేష్



**చిట్యాల ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలోని రైసింగ్ సన్ హై స్కూల్ ను గత 25 సంవత్సరాలుగా నడుపుచున్నాను. ఇటీవల సాంకేతిక కారణాలతో మా పాఠశాల బస్సు ప్రమాదవశుత్తు కాలిపోవడం జరిగింది. పాఠశాలకు మరియు మా స్కూల్ బస్ కు అన్ని విధాల ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి. కానీ కొంతమంది నాయకులు కావల్చుకొని అధికారులకు మా పాఠశాలకు సంబంధించిన పై అధికారులకు ముడుపులు ఇచ్చారని ఆరోపించడం సరికాదు ఏనాడు కూడా మా ఉన్నత అధికారులు గ్రామీణ పాఠశాల నుంచి ఎలాంటి ముడుపులు ఆశించడం లేదు. మాతోపాటు మా పాఠశాల అధికారులపై అసత్యపు ఆరోపణలు చేయడం సబబు కాదు. తరచూ పాఠశాలపై అసత్యపు ఆరోపణలు చేస్తూ పేపర్లలో ప్రకటన ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా యూట్యూబ్ ఛానల్ లో కొన్ని మీడియా ఛానల్లో తరచు అసత్యపు ఆరోపణలు సంబంధించిన వార్తలను పబ్లిక్ చేయడం జరుగుతుంది. వాళ్లు చెప్తున్న వాటిలో ఒకటి కూడా నిజం లేదు. . చెప్పుడు మాటలు వింటూ తరచూ పాఠశాలపై నాపై అసత్యపు ఆరోపణలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నారు. ఇకనైనా నాయకులు మాపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలి. యూట్యూబ్ ఛానల్ కానీ మీడియా వాళ్ళు గానీ మా పాఠశాల పై వస్తున్న అసత్యపు వార్తలను ప్రచురించొద్దని కరస్పాండెంట్ ఆకుల రమేష్ కోరుతున్నాను.

# పిల్లలు, గర్భిణీలకు కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడీలు..

● మేయర్ కొలగని శ్రీనివాస్..





**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** అంగన్వాడి సేవలు నేడు సమాజానికి కీలకంగా మారాయని, బాల బాలికలకు, గర్భవతులకు పుష్టికరమైన ఆహారము అందించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున కోతి రాంపూర్ పరిధిలో గల అంగన్వాడీల కేంద్రాల ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు , టీకాలు వంటి ఎన్నో ముఖ్యమైన సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయన్నారు. ఈ సేవలు అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పోషకాహారంతో పాటు పిల్లల పెరుగుదల, ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లను సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. ఎందుకంటే పిల్లల తల్లుల అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడి టీచర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు, పేద మహిళలకు అంగన్వాడీ పరిధిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డి డబ్ల్యు ఆఫీసర్ సరస్వతి, సిడిపిఓ ఆఫీసర్ సబితలతో పాటు ఐసిడిసిఎస్ సూపర్వైజర్స్, స్టాఫ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ, "స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారు.

● హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ మహరాజ్...

● కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్....



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** చత్రపతి శివాజీ మహారాజ్, "స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారని , హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ అని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ కొనియాడారు. కరీంనగర్ పట్టణం పద్మనగర్ లో శివాజీ యువ సమితి ఆధ్వర్యంలో గురువారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సామాన్య కుటుంబానికి చెందిన శివాజీ ఒక మహా సామ్రాజ్యానికి చత్రపతిగా ఎదిగిన తీరు భారతదేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. శివాజీ వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది వేసింది ఆయన తల్లి జిజియా భాయి అని, వారి వంశపారంపర్య వీరత్వం కూడా శివాజీలో ఆత్మగౌరవ జ్వాలను రగిల్చిందన్నారు. ఆ క్రమంలోనే యుద్ధ తంత్రాలు, సైనిక వ్యూహరచన , పరిపాలనా దక్షతను శివాజీ పుణికిపుచ్చుకున్నారని తెలిపారు. దుర్భేద్యమైన కోటల నిర్మాణం, గెరిల్లా యుద్ధ తంత్రాలతో శత్రువుల గుండెల్లో నిద్రపోయిన శివాజీ, "స్వరాజ్యం" అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారన్నారు. 1674లో జరిగిన రాజ్యాభిషేకంతో మరాఠా సామ్రాజ్యం సుస్థిరమైందన్నారు. భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అని అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదు, భారతీయ ఆత్మగౌరవ విజయానికి ప్రతీకగా నిలిచారన్నారు. "శౌర్యం కేవలం ఖడ్గంలో ఉండదు.. అది పాటించే విలువల్లో ఉంటుంది. నాయకత్వం అధికారంతో రాదు.. అది మన ఆత్మగౌరవం నుండి పుడుతుంది." స్వేచ్ఛ స్వాతంత్రాల పట్ల, స్వరాజ్ పాలన పట్ల శివాజీ చూపిన మార్గం తర్వాతకాలంలోజాతీయస్థాయిలో స్ఫూర్తిని నింపిందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, ధర్మం, కరుణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలన్నారు. ప్రోగ్రామ్ అనంతరం మేయర్ కొలగని శ్రీనివాస్ , మాజీ డిప్యూటీ మేయర్ సునీల్ రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గుంజేటి శివ, శివాజీయువ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, హరికాంత్ ,ఆదిత్య కిరణ్, అన్వేష్ ,మనీ బిజెపి నాయకులు ప్రమోద్ రావు సత్తిరెడ్డి, కొమరన్న ,అనిల్ సదానందం, శివరాం లుక్క విజయ్, రాజు ,వెల్దండి మురళి సుధాకర్ ,వెంకటాద్రి ,సుభాష్, హరి దాస్ కుమార్ ,నరసయ్య మధుసూదన్, పరుశురాం, రాజేశం, ప్రవీణ్, విష్ణు ,మహేష్ నరేష్, ధీరజ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సొగాని కొమురయ్య బీజేపీలో చేరిక..



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని 10వ డివిజన్‌కు చెందిన ఇండిపెండెంట్ కార్పొరేటర్ సొగాని కొమురయ్య నేడు భారతీయ జనతా పార్టీ (భారతీయ జనతా పార్టీ)లో చేరారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరియు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, సొగాని కొమురయ్య పార్టీలో చేరడం వల్ల కరీంనగర్‌లో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఆయన ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో బీజేపీలో చేరినట్లు పేర్కొన్నారు. సొగాని కొమురయ్య మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని, కరీంనగర్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరసమైన ధరలకే నాణ్యమైన 'అజంతా' షూస్, చెప్పల్స్

● కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగేందర్ ● అజంతా షూ కంపెనీ స్టోర్ ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్









**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నాణ్యమైన 'అజంతా షూ కంపెనీ స్టోర్' ద్వారా సరసమైన ధరలకే నాణ్యమైన షూస్, చెప్పల్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చారని ఖమ్మం నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగేందర్ అన్నారు. ఖమ్మంలోని కవిరాజ్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'అజంతా షూ కంపెనీ స్టోర్' ను గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను యుగంధర్ అభినందించారు. అజంతా షూ కంపెనీ నిర్వాహకులు మాట్లాడుతూ.. అజంతా షూ కంపెనీ స్టోర్ లో చిన్న పిల్లలు, యువత, వృద్ధులకు కావాల్సిన అన్ని రకాల నాణ్యమైన షూస్, చెప్పల్స్ అందుబాటులో సరసమైన ధరలకు విక్రయిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం యువ నాయకులు యుగంధర్ ను అజంతా షూ స్టోర్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, కార్పొరేటర్ సరిపుడి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బీజేపీపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్..



కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్): డైవర్ట్ పాలిటిక్స్, డ్రామా పాలిటిక్స్ బీజేపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కరీంనగర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌తో రహస్య ఒప్పందం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఆగమేఘాల మీద కండువాలు కప్పింది కూడా బీజేపీ నాయకులేనని ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి కరీంనగర్ ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలు బీజేపీ నాయకులను ఎంపీగా, ఎమ్మెల్సీగా, మేయర్‌గా గెలిపించారని, కేంద్రం నుండి కరీంనగర్‌కు ఏమి తీసుకొచ్చారో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎప్పటి నుండి అమలు చేస్తారో స్పష్టం చేయాలని కోరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. భారతీయ జనతా పార్టీ లాగా రాష్ట్రంపై పక్షపాత ధోరణి అవలంబించడం లేదని అన్నారు. బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్యాతండాలో ఉపాధి హామీ పనులకు ఆరంభం రూ.36 లక్షలతో అభివృద్ధి జోరు



రఘునాథపాలెం, ప్రతినిధి ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్): మండలంలోని భద్యాతండా గ్రామాభివృద్ధియే లక్ష్యంగా గ్రామంలో ఉపాధి హామీ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ నునావత్ పెంట్యా నాయక్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించగా, గ్రామంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుని క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. హాజరు నమోదు చేయించుకోకపోతే వేతనాలు జమ కావని స్పష్టం చేశారు. ప్రతి కార్మికుడు బాధ్యతగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులతో గ్రామంలో సుమారు రూ.36 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న పనుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామపంచాయతీ పాఠశాలలో మట్టి పోయించడం, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, వీధి లైట్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నునవత్ రవి, గ్రామ కార్యదర్శి సునీత, మాజీ ఉపసర్పంచ్ నునవత్ గౌస్, యూత్ మండల నాయకుడు నునావత్ కుమార్, వార్డు సభ్యులు గుగులోత్ అరుణ, బానోత్ బాజీ, మాలోత్ చందర్, ఎస్కె మహమ్మద్, మాజీ వార్డు మెంబర్ భూక్యా బాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, నాగేశ్వరరావు, మాలోతి రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి భద్రత కల్పించాలి

- ఆరోగ్య పథకాలలో గ్రామీణ వైద్యులకు ప్రాధాన్యత కల్పించాలి
- గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు








ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్) : గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఆపద సమయంలో తక్కువ ఖర్చుతో వైద్యం అందించేది గ్రామీణ వైద్యులేనని, ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సేవలను గుర్తించి గతంలో మాదిరిగా ప్రత్యేక శిక్షణను ఇచ్చి భద్రత కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. నిత్యం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ ఆరోగ్య సేవా పథకాలలో అవకాశం కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం మహిళా గ్రామీణ వైద్యులకు ప్రత్యేక సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు ప్రత్యేక శిక్షణ, భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటికి మూడో సంవత్సరం నడుస్తోందని, ఆర్ఎంపీలకు వెంటనే గుర్తింపునిచ్చి భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. అలాగే ఆర్ఎంపీ, పి.ఎం.పిలకు ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వామ్యం కల్పిస్తే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. అదేవిధంగా పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇవ్వడంతో పాటు బడ్జెట్లో నిధులు కేటాయించి సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి మాట్లాడుతూ.. ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని, సీరియస్ కేసులకు వైద్యం చేయరాదని సూచించారు. ఏదైనా సీరియస్ కేసు వస్తే వెంటనే సంబంధిత క్వాలిఫైడ్ డాక్టర్ల దగ్గరకు తరలించి రోగిని కాపాడే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, శ్రీనివాసాచారి, మధుప్రియ, జయమ్మ, శ్రీదేవి, బేగం, ఉష, సుశీల, కల్పన, మణి తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

- భజరంగ్ దళ్ భారీ బైక్ ర్యాలీ శివాజీ ఆదర్శాలతో యువత ముందుకు సాగాలి





ఏటూరునాగారం: ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్): ములుగు జిల్లా ఏటూరునాగారంలో గురువారం సాయంత్రం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ ప్రజల్లో దేశభక్తి, ధైర్యసాహసాలు, హిందూ సంస్కృతి పట్ల అవగాహనను పెంపొందించింది. శివాజీ జంక్షన్ వద్ద జెండా ఆవిష్కరణ చేసి, శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన ధైర్యం, న్యాయం, స్వరాజ్య సాధన మార్గం నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. **ఛత్రపతి శివాజీ మహారాజ్ గర్వించదగిన భారతీయ చరిత్ర** ఛత్రపతి శివాజీ మహారాజ్ 1630 ఫిబ్రవరి 19న శివనేరిలో జన్మించారు. ఆయన తండ్రి షాహాజీ భోసలే, తల్లి జిజాబాయి. చిన్నతనంలోనే తల్లి జిజాబాయి వద్ద నుండి రామాయణం, మహాభారతం, ధర్మం, ధైర్యం, న్యాయం వంటి విలువలను నేర్చుకున్నారు. చిన్న వయసులోనే దేశంపై, ప్రజలపై అపారమైన ప్రేమ పెంచుకున్న శివాజీ, విదేశీ పాలకుల అధీనంలో ఉన్న భారత భూభాగాన్ని విముక్తం చేయాలనే సంకల్పంతో స్వరాజ్య స్థాపనకు పూనుకున్నారు. అనేక కోటలను జయించి, వ్యూహాత్మకంగా సైన్యాన్ని నిర్మించి, గెరిల్లా యుద్ధ పద్ధతులను ప్రవేశపెట్టి, అప్పటి శక్తివంతమైన మొఘల్ సామ్రాజ్యాన్ని కూడా సవాల్ చేశారు. **సాహసం, న్యాయం, సమానత్వానికి ప్రతీక** శివాజీ మహారాజ్ కేవలం యోధుడు మాత్రమే కాదు సర్వమత సమభావం పాటించిన గొప్ప పాలకుడు. మహిళల గౌరవాన్ని కాపాడటం, ప్రజల ఆస్తులను రక్షించడం, న్యాయపాలన అందించడం ఆయన పాలనలో ముఖ్య లక్షణాలు. శత్రువుల మహిళలను సైతం గౌరవంగా చూడాలని తన సైన్యానికి కఠిన ఆదేశాలు ఇచ్చారు. రైతులు, కూలీలు, పేదల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేపట్టారు. ప్రజల పాలన ప్రజల కోసమే రాజ్యం అనే భావనను అమలు చేసిన తొలి భారతీయ రాజులలో శివాజీ ఒకరు. **యువతకు స్ఫూర్తి నాయకుల పిలుపు** ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి యువకుడికి ఒక దిక్సూచి. ఆయన చూపిన ధైర్యం, దేశభక్తి, ధర్మబద్ధమైన జీవితం నేటి యువత తప్పనిసరిగా అనుసరించాలి. హిందూ సమాజం ఐక్యంగా ఉండి, దేశ అభివృద్ధికి కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. **భారీగా పాల్గొన్న యువత** ఈ బైక్ ర్యాలీలో చక్రవర్తి, శ్రీనివాస్, రాజు, ప్రవీణ్‌తో పాటు భజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. పట్టణం మొత్తం కాషాయ జెండాలతో, "జై శివాజీ జై భవాని" నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి భావాలు, చారిత్రక అవగాహన, యువతలో స్ఫూర్తి మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# పొట్ట కోసం కోటితిప్పలు.. కూలీలతో ప్రాణాల చెలగాటం

## భద్రత లేని ప్రయాణం.. డ్రైవర్ల నిర్లక్ష్యం.. హరిమంటున్న అమాయక ప్రాణాలు



ఏటూరునాగారం: ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్): ములుగు జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పనుల కోసం వెళ్లే కూలీల జీవితాలు నిత్యం ప్రమాదాల మధ్య సాగుతున్నాయి. పొట్టకూటి కోసం పని వెతుక్కుంటూ వెళ్లే కూలీలు భద్రత లేని వాహన ప్రయాణాల కారణంగా ప్రాణాలను పణంగా పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో అధిక మొత్తంలో వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటల సాగు జరుగుతోంది. ముఖ్యంగా మిర్చి పంట కోత సమయంలో రైతులు పెద్ద సంఖ్యలో కూలీలను తీసుకెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఒకే వాహనంలో 20 మందికి పైగా కూలీలను కుక్కి కుక్కి తీసుకెళుతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అసురక్షిత ప్రయాణం నిత్య ప్రమాదంసాధారణంగా ట్రాక్టర్, ఆటో, బొలెరో, చిన్న గూడ్స్ వాహనాల్లో కూలీలను అధికంగా ఎక్కించుకుని, ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా తరలిస్తున్నారు. వాహన డ్రైవర్లు అందుబాటులో లేకపోతే, అనుభవం లేని వ్యక్తులతో వాహనాలను నడిపించడం, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే జిల్లాలో పలు సందర్భాల్లో కూలీలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నమోదయ్యాయి. అయినా సంబంధిత అధికారులు, వాహన యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పని కోసం వెళ్లే విద్యార్థులు కూడా.. విషాదకర విషయం ఏమిటంటే ఈ కూలీలలో చదువుకునే అమ్మాయిలు, అబ్బాయిలు కూడా ఉండడం. పేదరికం కారణంగా చదువు మధ్యలోనే పనికి వెళ్లాల్సి వస్తున్న విద్యార్థులు, భద్రత లేని ప్రయాణాల్లో ప్రమాదాలకు గురవుతుండడం సమాజానికి సిగ్గుచేటుగా మారింది. పొట్టకూటి కోసం పోరాటం ప్రాణాలపై ప్రమాదంరోజువారీ కూలీలకు పని అంటేనే జీవితం. పొట్ట కోసం బయటకు వెళ్లే ప్రతి ప్రయాణం చివరి ప్రయాణమవుతుందేమో అన్న భయంతోనే వారు అడుగులు వేస్తున్నారు. కుటుంబాన్ని పోషించాలనే ఆశతో బయలుదేరిన వారు, ప్రమాదంలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోతే, ఆ కుటుంబాల దుఃఖాన్ని మాటల్లో చెప్పలేం. తక్షణమే చర్యలు తీసుకోవాలిస్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు, కూలీలు కోరుతున్న ప్రధాన డిమాండ్లు: కూలీలను తరలించే వాహనాలపై కఠిన తనిఖీలు చేపట్టాలి. ఒక వాహనంలో పరిమిత సంఖ్యలోనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. వాహన డ్రైవర్లకు కౌన్సిలింగ్, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు, జరిమానాలు విధించాలి. వ్యవసాయ కూలీల కోసం ప్రత్యేక సురక్షిత రవాణా ఏర్పాట్లు చేయాలి. ఇకనైనా స్పందించాలి! ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు, ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవడం అత్యవసరం. ప్రతి రోజు కూలీలతో జరుగుతున్న ఈ ప్రాణాల చెలగాటాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రజలు సంబంధిత అధికారులను గట్టిగా కోరుతున్నారు.

# ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరాలి

- ప్రతి ఇంటా ఒక ఛత్రపతి జన్మించాలి
- మొఘలుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు శివాజీ
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- ఖమ్మం ఒకటో పట్టణంలో ఉద్వేగభరితంగా ఛత్రపతి జయంతి ఉత్సవాలు
- మాతృమూర్తి స్ఫూర్తితోనే మహారాజుగా ఛత్రపతి: ఘనంగా జయంతి వేడుకలు.





ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్): ఛత్రపతి శివాజీ మహారాజు కనబరిచిన అసమాన శౌర్యం, హిందూ ధర్మ రక్షణ కోసం ఆయన చేసిన అలుపెరగని పోరాటం నేటి యువతకు, ప్రతి హిందువుకూ ఆదర్శప్రాయమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం ఖిల్లా పైన కాషాయ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజును స్ఫూర్తిగా తీసుకొని సమరశంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం ఒకటో పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అదేవిధంగా ఖమ్మం గాంధీచౌక్ లో మరాఠీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివాజీ జయంతి వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో విదేశీ మొఘలాయిలు భరతమాతపై దండెత్తి మన సనాతన సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తూ, హిందూ సోదరుల మీద, మహిళల మీద దారుణమైన మారణహోమానికి పాల్పడుతున్న కష్టకాలంలో ఆనాటి మాతృమూర్తి జిజియాబాయి ఒక మహా వీరుడికి జన్మనిచ్చారని ఉద్వేగంగా కొనియాడారు. మొఘలులను ఎదిరించే శక్తి మనకు లేదన్న భర్త మాటలను సైతం కాదని, ఈ గడ్డపై హిందూ రాజ్యాన్ని స్థాపించాలనే అత్యంత బలమైన సంకల్పంతోనే ఆమె శివాజీకి జన్మనిచ్చారని నాయకులు గుర్తుచేశారు. చిన్ననాటి నుంచే శివాజీకి ధర్మాన్ని, పౌరుషాన్ని, యుద్ధ తంత్రాలను నూరిపోసి ఒక అజేయ యోధుడిగా జిజియాబాయి తీర్చిదిద్దారని ప్రశంసించారు. శివాజీ తన జీవితకాలంలో ఏనాడూ శత్రువులను చూసి వెన్నుచూపలేదని, అద్భుతమైన గెరిల్లా యుద్ధ తంత్రంతో బలమైన శత్రు మూకలను మట్టికరిపించి హిందూ సామ్రాజ్యాన్ని కాపాడారని వారు గర్జిం చారు. మహిళలను మాతృమూర్తులుగా గౌరవించే అత్యున్నత వ్యక్తిత్వం ఛత్రపతి సొంతమని కీర్తించారు. దేశం కోసం, ధర్మం కోసం మనం ఏం చేయగలమనే దానిపై ప్రతి ఒక్కరూ నిత్యం మథనపడాలని ఆకాంక్షించారు. ఒకటో పట్టణ అధ్యక్షుడు గడిల నరేష్ అధ్యక్షత వహించిన ఈ జయంతి వేడుకలలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పార్టీ పెద్దలు, హిందూ దళాల నాయకులు, మహిళా మోర్చా సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ ఉత్సవంలో రవీందర్ , మొతుకూరి వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, కొణతం లక్ష్మీనారాయణ, మధు, విజయరామ్ , శ్రీను, రాము, మహేందర్, జనార్దన్, సురేష్, చారి తదితర నాయకులు పాల్గొన్నారు. చివరగా సభ ప్రాంగణం జై భవానీ.. జై శివాజీ నినాదాలతో మారుమోగింది.

# రాజధానిలో పరుగులెత్తనున్న అభివృద్ధి పనులు

- 7 కొత్త సంస్థలకు భూములిచ్చిన ఏపీ సర్కార్
- మంత్రి నారాయణ ధీమా: "దేశం మొత్తం అమరావతి వైపే చూస్తోంది



**అమరావతి ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజధానిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సచివాలయంలో మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, మరియు సంధ్యా రాణిలతో కూడిన మంత్రివర్గ ఉపసంఘం అత్యంత కీలక భేటీ నిర్వహించింది. ఈ సమావేశంలో మొత్తం 22 సంస్థలకు భూ కేటాయింపులపై సమగ్రంగా చర్చించి, 7 కొత్త సంస్థలకు భూములిచ్చేందుకు కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ కు 2 ఎకరాలు, భారత వాతావరణ శాఖకు ఎకరం, నాబార్డ్ కు ఎకరం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు అర ఎకరం, జుూ= కు 0.74 ఎకరాలు, మరియు ఖఎదీ కి 0.4 ఎకరాల భూమిని కేటాయించగా.. బ్యాంకు సిబ్బంది నివాసాల కోసం కూడా ప్రత్యేక స్థలాన్ని కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. గతంలో 11 సంస్థలకు చేసిన కేటాయింపుల్లో కొన్ని మార్పులు చేసిన ప్రభుత్వం, ప్రస్తుతం నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయనే అంశంపై నిశితంగా సమీక్షించింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. దేశం మొత్తం అమరావతి వైపు చూసేలా నిర్మాణ పనులు జెట్ స్పీడ్‌తో జరుగుతున్నాయని, రాజధాని అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు.

# కందుకూరులో జేసీ కల్పనాకుమారి విస్తృత పర్యటన

- అంగన్వాడీ కేంద్రాలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తనిఖీ



**ఒంగోలు/కందుకూరు 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కందుకూరు పట్టణంలో జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి గురువారం విస్తృతంగా పర్యటించారు. ఉప్పుచెరువు, కృష్ణానగర్, విజయనగర్ కాలనీలలోని అంగన్వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఆయా కేంద్రాల్లో రికార్డులు,ఆహార సరుకుల నిల్వలను తనిఖీ చేసి,ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అన్న విషయాన్ని స్వయంగా తెలుసుకున్నారు.పిల్లలతో మాట్లాడి వారి ఆరోగ్యం,హాజరు వివరాలను తెలుసుకోగా, తల్లులతో కూడా ప్రత్యేకంగా సమావేశమై అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతను వివరించారు.చిన్ననాటి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తు బలపడుతుందని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.అనంతరం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జేసీ విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు.తరగతి స్థాయికి అనుగుణంగా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందేలా ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ హిమవంశీతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు సైబర్ భద్రత అవగాహన సదస్సు



**దేవనకొండ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో మహిళల కోసం సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ...సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ లు,బ్యాంకు ఖాతా వివరాలు,డెబిట్/క్రెడిట్ కార్డు నంబర్లు వంటి సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని తెలిపారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అలాగే చిన్నారుల రక్షణపై 'గుడ్‌టచ్ – బ్యాడ్ టచ్' అంశాలను వివరించి, పిల్లలకు అవగాహన కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు.ఏవైనా అనుచిత ఘటనలు గమనించినా లేదా సైబర్ మోసాలకు గురైన సందర్భంలో వెంటనే 100 నంబర్‌కు కాల్ చేయాలని,సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ మహిళలు,యువతులు పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు.సైబర్ భద్రతపై ఇటువంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

# తొగరు రమేష్ అకాల మరణం బాధాకరం

- కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్
- కుటుంబానికి 5వేలు ఆర్థికసాయం



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తొగరు రమేష్ అకాల మరణం బాధాకరమని కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్ అన్నారు.మృదు స్వభావి, అందరితో కలివిడిగా ఉండే స్నేహశీలి తొగరు రమేష్ అకాల మరణవార్త తెలుసుకుని వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయంను గురువారం ఖమ్మం కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్ అందజేశారు. 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోజడ్ల సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తగరు భాస్కర్, సిటీ కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్, జహీర్, బుడిగం, వెంకన్న, సారంగపాణి, రామకృష్ణ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తొగరు రమేష్ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.

# గడువు తీరాక అనధికార నిర్మాణాలపై చర్యలు

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**కర్నూలు ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నగర పరిధిలో అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలపై లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌యస్), బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ (బిపియస్) ల గడువు తీరిన తర్వాత తీసుకునే చర్యలను సంబంధిత వ్యక్తులకు స్పష్టంగా వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్,పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందికి సూచించారు.స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో ఎల్‌ఆర్‌యస్,బిపియస్ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా పథకాల దరఖాస్తులు, వాటి స్థితి, నోటీసుల జారీ, తదితర ప్రక్రియల పురోగతిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. పేద,మధ్య తరగతుల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌ఆర్‌యస్,బిపియస్ పథకాలను ప్రవేశపెట్టిందని,వాటిని సమర్థవంతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గి తప్పులు చేయరాదని స్పష్టం చేశారు. విధుల్లో తాను ఎప్పుడూ తప్పు చేయనని,చేయమని కూడా చెప్పనని, అదే విధంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడులకు లోనై పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బిపియస్ పథకం గడువు వచ్చే నెల 11తో ముగుస్తుందని, 20 వేల అనధికార నిర్మాణాలను గుర్తించగా ఇప్పటివరకు కేవలం 9 వేల నోటీసులే జారీ చేయడం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే మిగిలిన 11 వేల నోటీసులు జారీ చేయాలని, గుర్తించిన అనధికార నిర్మాణాలపై రెడ్ పెయింట్‌తో "బిపియస్–2025" అని స్పష్టంగా గుర్తులు వేయాలని ఆదేశించారు.ఇకపై తాను క్షేత్రస్థాయిలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నోటీసులు జారీ చేయకపోతే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌లపై బాధ్యులు చేసి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.ఎల్‌ఆర్‌యస్‌కు సంబంధించి 2,501 దరఖాస్తుల ద్వారా రూ.11.84 కోట్లు, బిపియస్‌కు సంబంధించి 912 దరఖాస్తుల ద్వారా రూ.1.92 కోట్ల నిధులు నగరపాలకకు జమ అయ్యాయని తెలిపారు. అయితే నగర పరిధిలో దాదాపు 360కు పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటిలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.నగర ప్రజలు అనధికార లేఅవుట్లు, నిర్మాణాల క్రమబద్ధీకరణ అవసరాన్ని గ్రహించి చట్టబద్ధత పొందేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కుమార్ మామిడి తోటను పరిశీలించి భరోసానిచ్చిన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్





**శింగనమల ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** పుట్లూరు మండల పరిధిలోని బాలాపురం గ్రామ సమీపంలో దుండగుల చర్యలతో దగ్ధమైన మామిడి తోటను మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ గురువారం సందర్శించారు. బాధిత రైతు, మండల వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగ అధ్యక్షుడు దాసోల్ల పవన్ కుమార్‌ను పరామర్శించి ఆయనకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా శైలజనాథ్ మాట్లాడుతూ, పూత దశలో ఉన్న మామిడి తోట అగ్నికి ఆహుతి కావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఏడాది పొడవునా కష్టపడి పెంచిన పంట క్షణాల్లో నష్టపోవడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి అరాచక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ పరంగా,వ్యక్తిగతంగా తాము ఎప్పుడూ అండగా ఉంటామని పవన్ కుమార్‌కు భరోసా ఇచ్చారు. ఘటనపై వెంటనే స్పందించిన శైలజనాథ్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పుట్లూరు సీఐతో సంప్రదించి కేసు నమోదు చేసి నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల తహశీల్దార్‌తో మాట్లాడి తోటకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతుకు తగిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి,సర్పంచ్ కృష్ణారెడ్డి,బాబు, సురేష్,నారాయణస్వామి,మల్లికార్జున రెడ్డి,నాగేశ్వరరావు,నీలకంఠరెడ్డి,రమణారెడ్డి,బీసీ నారాయణస్వామి,బైయేష్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ హరికృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఏబీఆర్ డ్యామ్ పంపింగ్ వ్యవస్థకు మహర్దశ

- రూ.3.50 కోట్లు మంజూరు..

**ఉరవకొండ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్): –** ఉరవకొండ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలకు తాగునీరు అందించే ప్రధాన వనరు అయిన పీఏబీఆర్ డ్యామ్ వద్ద నెలకొన్న రా–వాటర్ పంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో మోటార్ల మరమ్మతులు మరియు కొత్త మోటార్ ఏర్పాటు కోసం రూ.3.50 కోట్లను మంజూరు చేయించారు.డ్యామ్ వద్ద నీటిని తోడేందుకు ఉన్న రెండు మోటార్లలో ఒకటి పూర్తిగా దెబ్బతినడంతో ప్రస్తుతం కేవలం ఒకే మోటార్‌తో పంపింగ్ కొనసాగుతోంది. దీంతో తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగే పరిస్థితి నెలకొంది. సమస్య తీవ్రతను గుర్తించిన మంత్రి వెంటనే అధికారులతో సమీక్ష నిర్వహించి నిధుల విడుదలకు చర్యలు తీసుకున్నారు. పీఆర్&ఆర్ శాఖ ద్వారా ఎన్ఎస్ఆర్‌డీడబ్ల్యూఎస్‌పీ పథకం కింద ప్రత్యేక మరమ్మతుల కోసం రూ.3.50 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం సాగునీరు, తాగునీటి సరఫరాపై అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పీఏబీఆర్ పంపింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. కొత్త మోటార్ ఏర్పాటుతో పంపింగ్ సామర్థ్యం పెరిగి, నిరంతర నీటి సరఫరా సాధ్యమవుతుందని ఆయన వివరించారు.వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని నిధులు మంజూరు చేయడం పట్ల ఉరవకొండ నియోజకవర్గ ప్రజలు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పీఏబీఆర్ డ్యామ్ పంపింగ్ వ్యవస్థ బలోపేతం కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడనుంది.




# జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు...

**తిమ్మాపూర్ ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం రోజున హిందూ హృదయ సామ్రాట్, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా గద్దె ప్రాంగణం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ సేన నేతలు మాట్లాడుతూ హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు , హిందుత్వమే నినాదంగా , స్వధర్మమే ప్రధానంగా భారతజాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు , భవాని మాత ఆజ్ఞతో భారత జాతిని ముష్కరుల నుండి రక్షించిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానంతరం తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన, ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిందం నరసయ్య, అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా కన్నం సాయి కృష్ణ , ఉపాధ్యక్షులుగా కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్ , కురుక్కల స్వామి, కార్యదర్శులుగా చిందం అంజి, జంగపల్లి వినయ్, బుట్టి వెంకటేష్, ఎలుక మురళి , కోశాధికారిగా వంగల మధు , సంయుక్త కార్యదర్శులుగా వకులభరణం శ్రీధర్, దామోదరాచారి , దురిశెట్టి మురళి , నేదునూరప్రదీప్ద్ , ప్రచార కార్యదర్శిగా గర్షకుర్తి ప్రదీప్ లతోపాటు ముఖ్య సలహాదారులుగా బొంతల కళ్యాణ్ చంద్ర , దురిశెట్టి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివాజీ సేన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొత్తూరి శ్రీనివాస్, కన్నం సాయి కృష్ణలు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలోనే ప్రప్రదమంగా ఏర్పాటు చేసిన శివాజీ సేన లో బాధ్యతలు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఆకర్షణీయమైన చత్రపతి శివాజీ విగ్రహాన్ని వీలైనంత తొందరలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు భావితరాలకు గుర్తుండిపోయేలా ఇక్కడి ప్రాంతంలో ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ పేరిట మహనీయుల విగ్రహాలను ఇక్కడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య , శివాజీ సేన బాధ్యులు కొత్తూరి శ్రీనివాస్ , కన్నం సాయి కృష్ణ , కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్ , కురుక్కల స్వామి, వంగల మధు , దామోదరాచారి , బూట్ల కర్ణాకర్, వెంకట రమణ బొంతల కళ్యాణ్ చంద్రలు పాల్గొన్నారు.




# అందరి పెదాలపై నవ్వులు పూయించే చిత్రం

హీరో సత్యదేవ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సత్యదేవ్ నటిస్తున్న 15వ చిత్రమిది. ఈ చిత్రాన్ని త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. పూర్తి ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ తో దర్శకుడు లక్ష్మినారాయణ పుట్టంచెట్టి రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. బుధవారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనం గా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. యంగ్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. లక్ష్మినారాయణ పుట్టంచెట్టి ఫస్ట్ షాట్ కు డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లక్ష్మి నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ "అందరి పెదాలపై నవ్వులు పూయించే చిత్రమిది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కు వెళ్తున్నాం. రామ్ మిరియాల మా సినిమాకు మంచి మ్యూజిక్ చేస్తున్నారు"అని అన్నారు




# 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి సెకండ్ సింగిల్ ప్రోమో రిలీజ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర బృందం నుంచి మరో అప్ డేట్ వచ్చేసింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాలోని రెండో పాట ప్రోమోను మేకర్స్ నేడు విడుదల చేశారు.'ఆరా ఆఫ్ ఉస్తాద్' పేరుతో వస్తున్న ఈ రెండో పాట ప్రోమోను గురువారం విడుదల చేశారు. ఈ పూర్తి లిరికల్ వీడియోను ఫిబ్రవరి 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ పాటకు ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ సాహిత్యం అందించగా, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. ఇక, ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్. పార్తిబన్, అశుతోష్ రాణా, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేసవి సీజన్‌లో రాబోతున్న తొలి పెద్ద సినిమా ఇదే కావడంతో బాక్సాఫీస్ వద్ద సందడి ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.



: రానా

# జీవితంలో ఒంటరిగా ఉండడం అదే తొలిసారి

'బాహుబలి' చిత్రంలో భల్లాలదేవ పాత్రతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రానా దగ్గుబాటి, ఆ సినిమా కోసం తన శారీరక రూపాన్ని పూర్తిగా మార్చుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత తన జీవితంలో జరిగిన అనూహ్య పరిణామాల గురించి తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. అన్నింటికంటే ఆరోగ్యం ముఖ్యమని నాకు ఆ సమయంలోనే తెలిసిందని పేర్కొన్నారు. తనకు తీవ్రమైన ఆరోగ్య సమస్య ఉందని తెలిసినప్పుడు నిజంగా షాక్ అయ్యానని రానా పేర్కొన్నారు. సర్జరీ కోసం అమెరికాకు వెళ్లాల్సి వచ్చిందని, కుటుంబాన్ని విడిచి కొన్ని రోజులు ఒంటరిగా గడపడం తన జీవితంలో అదే మొదటిసారి అని వివరించారు. ఆ సమయంలోనే 'నేనెవరు?' అనే ప్రశ్నకు సమాధానం దొరికిందన్నారు. అప్పటి నుంచి జీవితాన్ని కొత్త కోణంలో చూస్తున్నానని రానా తెలిపారు. ఆరోగ్య సమస్య తెలిసిన తర్వాత అప్పటికే అంగీకరించిన కొన్ని ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చిందన్నారు. అందులో ఒక రెజ్లర్ కథ కూడా ఉందని వెల్లడించారు. శారీరకంగా వచ్చిన మార్పుల వల్ల ఆ పాత్రలకు తాను సరిపోనని భావించి, తీసుకున్న అడ్వాన్స్‌ను సైతం నిర్మాతలకు తిరిగి ఇచ్చేశానని తెలిపారు. అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తుండగా ఓ ఇమిగ్రేషన్ అధికారి తనను గుర్తించి కింగ్ భల్లాల దేవ అని పిలవడంతో 'బాహుబలి' రోజుల్ని మళ్లీ గుర్తుచేసుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

**'వరుణ్ తేజ్‌లో నన్ను చూసుకున్నా'**

రానా మాట్లాడుతూ.. తన స్నేహితుడు వరుణ్ తేజ్ ఒక రోజు పరామర్శించేందుకు వచ్చాడని, అతను కూడా తన లాగే ఎత్తుగా, ఫిట్‌గా ఉంటాడన్నారు. ఆ రోజు అతడిలో తాను చూసుకున్నానని, తను చేయాల్సిన కొన్ని సినిమాలను వరుణ్‌కు ఇవ్వాలా? అని కూడా అనిపించిందన్నారు. గతంలో తనకు కిడ్నీ సమస్యలు ఉన్నాయని రానా వెల్లడించిన సంగతి తెలిసిందే. కుడి కన్నుకూ శస్త్రచికిత్స జరిగింది. సోలో హీరోగా సినిమా వచ్చి చాలా కాలమైనా, వివిధ ప్రాజెక్టుల్లో కీలక పాత్రలు పోషిస్తూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇటీవల వెట్టాయాన్ చిత్రంలో రజినీకాంత్‌తో కలిసి నటించారు. అలాగే 'స్పై', 'మిరాయ్', 'కాంత', 'పరాశక్తి' చిత్రాల్లో అతిథి పాత్రల్లో కనిపించారు. నిర్మాతగా కూడా బిజీగా ఉన్నారు. 'హను -మాన్' సీక్వెల్ అయిన జై హనుమాన్‌లో రానా కీలక పాత్రలో నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల టాక్.




# అండర్ 18... ఐశ్వర్య రాజేశ కొత్త సినిమా

ప్రముఖ నటి ఐశ్వర్య రాజేశ్, నటుడు విక్రాంత్ ప్రధాన పాత్రలలో తెరకెక్కుతున్న కొత్త చిత్రానికి 'అండర్ 18' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ లుక్‌ను ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ ఆవిష్కరించడం విశేషం. ఈ చిత్ర దర్శకుడు కార్తీక్ పెరుమాల్‌సామి గతంలో వెట్రిమారన్ దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు.

ఎస్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బి. జగదీశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మద్రాస్‌కారన్' విజయం తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న చిత్రమిది. 'అండర్ 18' సినిమా వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఒక ఎమోషనల్ క్రైమ్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. నేరం కారణంగా ప్రభావితమైన ఒక కుటుంబం యొక్క భావోద్వేగాలను, క్రైమ్ ప్రపంచంలోని క్రూరమైన కోణాలను ఈ సినిమాలో చూపించనున్నట్లు తెలుస్తోంది. తమిళనాడులోని అంతగా వెలుగులోకి రాని కొన్ని నేరాల నేపథ్యాన్ని దర్శకుడు ఈ కథ కోసం ఎంచుకున్నారని సమాచారం.సామాజిక వాస్తవికత, కుటుంబ భావోద్వేగాల కలబోతగా ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో కిశోర్‌తో పాటు పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. హోసూర్, చెంగల్పట్టు, చెన్నైలోని వాస్తవ లొకేషన్లలో చిత్రీకరణ జరపనున్నారు.ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్, దర్శకుడు వేల్‌రాజ్ కెమెరామ్యాన్‌గా పనిచేస్తుండగా, సామ్ సి.ఎస్. సంగీతం అందిస్తున్నారు. ఇళంగో కృష్ణన్, కార్తీక్ నేతా పాటలకు సాహిత్యం అందిస్తున్నారు.

# రాకింగ్ స్టార్ యష్ 'టాక్సిక్' టీజర్ వచ్చేస్తోంది..



కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటించిన క్రేజీ పాన్ ఇండియా మూవీ టాక్సిక్. ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదల ఈ మూవీ గ్లింప్స్ సెన్సేషన్ సృష్టించింది. దీంతో ఈ మూవీపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో మూవీ మేకర్స్ నుంచి మరో అప్డేట్ వచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా టీజర్ ను విడుదలో చేయబోతున్నారు. రేపు(ఫిబ్రవరి 20) ఉదయం 9.35 గంటలకు టాక్సిక్ టీజర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పోస్టర్ ను వదిలారు. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయన తార, బాలీవుడ్ హాట్ బ్యూటీ కియారా అద్వానీ, కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ తోపాటు మరో బాలీవుడ్ నటి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించిన పోస్టర్స్ విడుదల చేయగా సినిమాపై హైప్ ను క్రియేట్ చేశాయి. కాగా, మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ థియేటర్లలో పెద్ద ఎత్తున విడుదల కానుంది.

# ఆ డైరెక్టర్‌తోనే హీరోగా ఎంట్రీ ఇవ్వాలి.. కానీ: దేవిశ్రీ ప్రసాద్

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా త్వరలో వెండితెరకు పరిచయం కానున్నారనే విషయం తెలిసిందే. 'ఎల్లమ్మ' అనే సినిమాతో ఆయన హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమా కంటే ముందే మరో డైరెక్టర్‌తో సినిమా చేయాల్సి ఉంది.. కానీ, అది జరగలేదట. ఆ డైరెక్టర్ మరెవరో కాదు.. సుకుమార్. సుకుమార్, దేవిశ్రీల మధ్య ఉన్న అనుబంధం గురించి అందరికీ తెలిసిందే. సుకుమార్ ప్రతీ సినిమాకి డిఎస్‌పినే సంగీత దర్శకుడు. ఈ నేపథ్యంలో దేవిని హీరోగా పరిచయం చేయాలని సుకుమార్ భావించారట. కానీ, అదే సమయానికి దేవి తండ్రి చనిపోవడంతో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదని దేవిశ్రీ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.ఇప్పుడు 'బలగం' సినిమాతో సూపర్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వేణు యెల్దండి డైరెక్షన్‌లో దేవిశ్రీ ప్రసాద్ హీరోగా పరిచయం కానున్నారు. కొద్ది రోజుల క్రితమే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. దైవిక అంశాలతో ముడిపడిన ఈ గ్రామీణ నేపథ్య చిత్రంలో దేవిశ్రీ ఓ డప్పు కళాకారుడిగా కనిపించనున్నారు. అయితే నటన విషయంలో తనను దర్శకులు త్రివిక్రమ్, హరీశ్ శంకర్, నిర్మాత దిల్ రాజు తదితరులు ప్రోత్సాహించారని దేవి శ్రీ వెల్లడించారు.

